క్లుప్తంగా

నందపాల్‌రెడ్డికి అభినందన



సీఎం జగన్‌ను కలిసిన నందపాల్‌రెడ్డి

నార్పల: జంగంరెడ్డిపల్లికి చెందిన యర్రదిమ్మి నందపాల్‌రెడ్డి యూపీఎస్సీలో 989 ర్యాంకు సాధించి ఐడీఈఎస్(ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్ సర్వీస్)కు ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన తాడేపల్లిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా సీఎం ఆయన్ను అభినందించారు. తాను ఈ స్థాయికి చేరుకోవడానికి తల్లిదండ్రులు చంద్రకళ, శంకర్‌రెడ్డి, మేనమామలు సూర్యనారాయణరెడ్డి, బయపరెడ్డి ప్రోత్సాహమేనని నందపాల్ తెలిపారు.

మన్యసూక్త హోమం

గుంతకల్లు రూరల్: భక్తులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతోనూ ఉండాలని కోరుకుంటూ ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో మన్యసూక్తహోమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ యాగశాలలో సీతారామలక్ష్మణ చిత్రపటాలను కొలువదీర్చి పూజల అనంతరం హోమాన్ని చేపట్టారు.

కర్ణాటకకు వెళ్లి ఈకేవైసీ



ఈకేవైసీ నమోదు చేస్తున్న వలంటీర్ రమేష్

గుంతకల్లు రూరల్: జీ.కొట్టాల గ్రామానికి చెందిన వలంటీర్ కర్ణాటకలోని కంప్లికొట్టాలకు వెళ్లి అమ్మఒడి ఈకేవైసీ నమోదు చేశాడు. వివరాలు..గ్రామానికి చెందిన శ్యామ్ కర్ణాటకలోని కంప్లి కొట్టాల గ్రామానికి చెందిన రేణుకను వివాహం చేసుకున్నాడు. కాన్పు కోసం రేణుక పుట్టింటికి వెళ్లింది. విషయం తెలుసుకున్న వలంటీర్ రమేష్ దాదాపు 280 కి.మీ దూరం వెళ్లి రేణుక ఈకేవైసీ నమోదు చేశాడు. దీంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నిబంధనలు తప్పక పాటించాలి



మాట్లాడుతున్న డీఎస్పీ శివారెడ్డి

బుక్కరాయసముద్రం: ముస్లింలు బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని అనంతపురం రూరల్ డీఎస్పీ శివారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముస్లింలతో బక్రీద్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం గోవధ నిషేధమన్నారు. ముస్లింలు పండుగలో పొట్టేళ్లు, మేకలు, గొర్రెలు ఖుర్బానీగా నిర్వహించుకోవాలన్నారు. సీఐ నాగార్జునరెడి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, డీటీ ప్రతాప్‌రెడ్డి, మైనార్టీ కో ఆప్షన్ సభ్యుడు రషీద్, మౌలానా యూసుఫ్, చాంద్‌బాషా, నబీ రసూల్, షాషావలి, డిజిటల్ బాషా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: బక్రీద్ రోజు పట్టణంలోని కబేళాల్లో గోవులను వధించరాదని డీఎస్పీ నరసింగప్ప తెలిపారు. మంగళవారం సాయంత్రం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ముస్లిం మతపెద్దలు, ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ముస్లింలు బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. టూటౌన్, రూరల్ సీఐలు గణేష్, మహేశ్వరరెడ్డి, ఎస్ఐలు మురహరి, గోపాలుడు, సురేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బుక్కరాయసముద్రం: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీకేఎస్ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్వాతి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మలేరియా నివారణ మాసోత్సవం నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రి నుంచి మీదుగా స్టేట్ బ్యాంక్ వరకూ ర్యాలీ చేపట్టారు. సీహెచ్ఓ మోహన్ రావు, పీహెచ్ఎన్ చెన్నమ్మ, సూపర్‌వైజర్లు ఈశ్వరమ్మ, రమీజా, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు గాయాలు

పెద్దవడుగూరు : మండల కేంద్రం సమీపంలో బైక్‌పై నుంచి పడి పోలీసులకు గాయాలయ్యాయి. వివరాలు..మంగళవారం ఉదయం ఏఎస్ఐ నారాయణనాయక్, జమేదార్ మనోహర్ అనంతపురం నుంచి బైక్‌పై పెద్దవడుగూరుకు బయలుదేరారు. మండల కేంద్రం సమీపంలో ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడి గాయపడ్డారు. వారిని స్థానికులు అనంతపురం తరలించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 27వ వార్డు ఆస్పత్రి పాలెంలో మంగళవారం ఉదయం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. స్థానిక ఆస్పత్రి వీధి వద్ద ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు నాయకులు టీకె ఫయాజ్, నాగరంగయ్య ,రఘుతో కలసి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సచివాలయ సెక్రటరీలను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్దకే పాలన, సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందివ్వడంతో ప్రజల గుండెల్లో సీఎం జగనన్న నిలిచారన్నారు. జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన వంటి పథకాల ద్వారా విద్యారంగంలో సీఎం జగనన్న విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నను ఆశీర్వదించాలని వృద్ధులు, మహిళలు, వికలాంగులు, యువకులను ఎమ్మెల్యే కోరారు. ఏపీ సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచెం రాంమోహన్‌రెడ్డి, కౌన్సిలర్ రంగనాథరెడ్డి, చిన్ననాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కుమార్, నాయకులు బాబయ్య, బాబా, బషీర్, ప్రసాద్, లక్ష్మీరంగయ్య, కిట్టు, మనోజ్‌కాశీ తదితరులు పాల్గొన్నారు.





సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులమత, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాతకొత్తపేట, మామిళ్లచెరువు గ్రామాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, సర్పంచ్ గురుమస్తాన్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు రాము యాదవ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటికే వస్తున్నాయన్నారు. అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కిన తరువాత చంద్రబాబు వాటిని విస్మరించారన్నారు. అయితే సీఎం జగన్ ఇచ్చిన ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఇచ్చిన హామీలన్నింటినీ అము చేశారన్నారు.

ఎమ్మెల్యే ఆర్థిక సాయం

గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైవీఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గుంతకల్లు మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలా యాదవ్, నాయకులు సుధాకర్, వెంకట్రాముడు, సురేష్, రవిరాయల్, గంగాధర్, ఓబుళప్ప, ప్రకాష్, అబ్దుల్ వాహబ్, నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు వరదరాజులు, ఫరూక్, వాల్మీకి శివ, రమణ, నరేష్, నాయకులు క్రషర్ మధు, గురుప్రసాద్, సుభాష్‌రెడ్డి, మల్లయ్య, బేడల వెంకట్రాముడు, తహసీల్దార్ మహబూబ్ బాషా, ఈఓఆర్డీ శివాజీరెడ్డి పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ మృతి



శ్రీనివాసులు (ఫైల్‌ఫోటో)

గుత్తి: ఎస్ఎస్‌పల్లికి చెందిన వైఎస్సార్ సీపీ మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు అలియాస్ శనక్కాయల శీనా మృతి చెందాడు. శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారం రోజుల క్రితం కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడం మంగళవారం ఉదయం మృతి చెందాడు. శ్రీనివాసులు మృతి పట్ల వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్బీ, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్‌యాదవ్, కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య, ఖాజా ఖాన్, వరదరాజులు తదితరులు సంతాపం ప్రకటించారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలి

గుత్తి రూరల్: డీఎస్సీ-98 క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తించి వృత్తికి వన్నే తేవాలని ఎంఈఓ రవినాయక్, మనోహర్ సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో డీఎస్సీ-98 క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఎంఈఓలను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఉపాధ్యాయులు పక్కీరప్ప, గిరిధర్, లాలుసాహెబ్, శర్మస్, మురళి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాలికకు తీవ్రగాయాలు

యాడికి: కొట్టాలపల్లె వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలికకు తీవ్రగాయాలయ్యాయి. వివరాలు..మండల కేంద్రానికి చెందిన అశోక్ కుమార్, జయలక్ష్మి దంపతులు తమ కూతురు శాంతితో కలిసి తాడిపత్రికి వెళ్లారు. అక్కడ పని ముగించుకుని స్వగ్రామానికి బయలుదేరారు. కొట్టాలపల్లె వద్ద ఎదురుగా వస్తున్న మరో బైక్‌ను ఢీకొన్నారు. ఘటనలో శాంతి కాలు విరిగింది. ఆమెను 108లో తాడిపత్రికి తరలించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనతో పాటు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం పడుతున్న తపన చూసి టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు పెద్దవడుగూరు మండలం బుర్నాకుంట గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు తెలిపారు. మంగళవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాయలంలో ఎమ్మెల్యే సమక్షంలో నాగార్జున, లక్ష్మి నారాయణ, మహమ్మద్, నసీరుద్దీన్, ఇమామ్, ప్రసాద్, ఆదినారాయణ, తిరుపాలు, ఉదయ్ కుమార్, ఉమాకాంత్ కుటుంబాలతో పాటు మరో 10 కుటుంబాలకు చెందిన వారు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నను సీఎం చేసుకుంటామని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

అర్హులందరికీ ధ్రువపత్రాలు అందించండి

శింగనమల: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ 11 ధ్రువపత్రాలను ఉచితంగా అందించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం పెరవలిలో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వేను పరిశీలించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, ఎంపీడీఓ నిర్మలాకుమారి, పంచాయతీ కార్యదర్శి ప్రసాదు పాల్గొన్నారు.

యల్లనూరు: ప్రజా సేవలు అందించడంతో సచివాలయ వ్యవస్థ ఆదర్శంగా ఉండాలని మండల స్పెషలాఫీసరు ఫిరోజ్‌ఖాన్ అన్నారు. మంగళవారం జగనన్న సురక్షలో భాగంగా నిట్టూరు, పెద్దమల్లేపల్లి సచివాలయాలను తనిఖీ చేశారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వలంటీర్లు ఇంటింటా తిరిగి ప్రజలకు ఏఏ ధ్రువపత్రాలు అవసరమో సేకరించాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరుపై ఆరా తీశారు. జగనన్న గృహాలను పరిశీలించారు. తహసీల్దార్ సుమతి, ఏపీఓ షబ్బీర్‌బాషా ఉన్నారు.

పుట్లూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ధ్రువీకరణ పత్రాలను అందించాలని మండల ప్రత్యేక అధికారి ఓబుళమ్మ అన్నారు. మంగళవారం ఆమె కడవకల్లు, పుట్లూరు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్షపై సమావేశం నిర్వహించారు. ప్రతి వలంటీర్ క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి వారికి కావాల్సిన ధ్రువీకరణ పత్రాల వివరాలను సేకరించాలన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న సుధారాణి

తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంపీడీఓ యోగానంద రెడ్డి, ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్ పాల్గొన్నారు.

గార్లదిన్నె: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని తహసీల్దార్ ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం మర్తాడులో జగనన్న సురక్ష సర్వేను తహసీల్దార్, ఎంపీడీఓ తేజోత్స్న పర్యవేక్షించారు. సర్వే ఏవిధంగా చేస్తున్నారు, ఇప్పటి వరకు ఎన్ని కుటుంబాలకు సర్వే పూర్తి చేశారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

యాడికి: అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింపజేయాలని సచివాలయాల మండల కన్వీనర్ శివప్రసాద్, ఎంఎల్ఓ నాగిరెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని వేములపాడు సచివాలయంలో సర్పంచు ఓంకారమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

పామిడి: గజరాంపల్లిలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష సర్వేను ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్ మంగళవారం పర్యవేక్షించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమాతో నిరుపేదలకు ధీమా

గుంతకల్లుటౌన్: వైఎస్సార్ బీమా నిరుపేదలకు ధీమా ఇస్తుందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 25వ వార్డుకు చెందిన మహబూబ్‌బాషా కుటుంబ సభ్యులకు మంగళవారం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో రూ.5 లక్షల వైఎస్సార్ బీమా పరిహారం అందజేశారు. మెప్మా టీపీఆర్ఓ మోహన్, కోఆప్షన్‌సభ్యుడు, 25వ వార్డు ఇన్‌ఛార్జ్ ఫ్లయింగ్‌మాబులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రభుత్వ అదనపు ఖాజీ అబ్దుల్‌సత్తార్ సాబ్‌ను ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పరామర్శించారు. మంగళవారం సోఫియాస్ట్రీట్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య,యోగక్షేమాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. వక్ఫ్‌బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు అహమ్మద్‌బాషా, కౌన్సిలర్ జేసీబీ చాంద్‌బాషా, కోఆప్షన్ సభ్యుడు ఫ్లయింగ్‌మాబు పాల్గొన్నారు.



మహిళకు నగదు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

కొట్టాలపల్లిలో 104 సేవలు

పెద్దపప్పూరు: మండలంలోని కొట్టాలపల్లిలో మంగళవారం 104 సిబ్బంది వైద్యసేవలు అందించారు. డా.కళ్యాణ్‌కుమార్ రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ పల్లవి, ఎంపీహెచ్ఏలు శశికళ, విల్సన్, ఆశాకార్యకర్త అనంతమ్మ పాల్గొన్నారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

తాడిపత్రి టౌన్: భోగసముద్రం గ్రామంలో మంగళవారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం కింద వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 60 మందికి పరీక్షలు నిర్వహించగా 15 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు ప్రభుత్వ కంటి వైద్యాధికారి మధుసూదనరాజు తెలిపారు. వచ్చే నెలలో కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. చుక్కలూరు వైద్యాధికారి లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

దోబీఘాట్ మరమ్మతుకు రూ.లక్ష సాయం



నగదు అందిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్: స్థానిక శివాలయం సమీపంలోని పెన్నానది వద్దనున్న దోబీఘాట్ మరమ్మతుకు రూ.లక్ష నగదును మంగళవారం ఎమ్మెల్యే తనయులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి , సాయిప్రతాపరెడ్డి రజకాభివృద్ధి సంస్థ నాయకులకు అందజేశారు. దోబీఘాట్ దెబ్బతినడంతో రజకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను రజకాభివృద్ధి సంస్థ నాయకులు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి విన్నవించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ఆయన తనయులు నగదు అందించారు. రజకాభివృద్ధి సంస్థ నాయకులు డీవీకుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరులోపు ఆస్తి పన్ను చెల్లించండి

తాడిపత్రి అర్బన్: ఆస్తి పన్ను ఈనెల 30లోపు చెల్లించాలని మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరీబాయి మంగళవారం ప్రజలను కోరారు. వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

నాసిరకం విత్తనాలు అమ్మితే చర్యలు

పెద్దవడుగూరు : మండలంలో నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ వెంకట్రాముడు, విజిలెన్స్ ఏఓ వాసుప్రకాస్, ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్బీకే లో రైతుల, వ్యవసాయ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కండి

గుంతకల్లు: పట్టణంలోని ధర్మవరం లెవల్ క్రాసింగ్ గేట్ స్థానంలో రోడ్డు అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) ఏర్పాటుకు సహకరించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఈద్గా ఫంక్షన్ హాల్‌లో ధర్మవరం గేట్ ఎల్‌సీ గేట్ స్థానంలో ఆర్‌యూబీ ఏర్పాటుపై తహసీల్దార్ బి.రాము అధ్యక్షత గ్రామసభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డీఎస్పీ నరసింగప్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.భవాని, వైస్ చైర్‌పర్సన్ మైమూన్‌బీ, సెక్షన్ ఇంజినీర్ రెడ్డినాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మవరం ఎల్‌సీ గేట్ పట్టణ అభివృద్ధికి అవరోధంగా మారిందన్నారు. ఆర్‌యూబీ ఏర్పాటుతో 63 ఇళ్లు పోతాయని, వారికి అనువుగా ఉండడంతోపాటు విలువైన స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఇక గుంతబావి మోరీ వద్ద మరో మోరీ ఏర్పాటు చేసే పరిస్థితి లేదని గతంలోనే రైల్వే అధికారులు తెలియజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక బైపాస్ లైన్ కానీ, యూ అకారం బ్రిడ్జి ఏర్పాటుకు అస్కారం లేదన్నారు. ఆర్‌డీఓ రవీంద్ర మాట్లాడుతూ ఎల్‌సీ గేట్ తొలగింపుతో వేలాది మందికి మేలు కలుగుతుందని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లకు ఎక్కువగా ఎఫెక్ట్ కాకుండా ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ఎక్కడా రాజీపడకుండా సంతృప్తికరమైన నష్టపరిహారం చెల్లిస్తున్నామన్నారు. ఆర్‌యూబీ నిర్మాణంలో ఎమ్మెల్యే చొరవ చూపడంపై ఆయన్ను సన్మానించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్

ఆర్‌యూబీ నిర్మాణంపై సలహాలివ్వండి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ధర్మవరం రైల్వే లెవెల్‌క్రాసింగ్ గేట్ వద్ద ఆర్‌యూబీ(రైల్ అండర్ బ్రిడ్జి) నిర్మాణంపై అంగీకారం, అభ్యంతరాలు, సలహాలు, సూచనలను రాతపూర్వకంగా స్వీకరించడానికి మున్సిపల్ ఆఫీసులో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుంచి జూలై 8 వరకు మున్సిపల్ ఆఫీసు పనిదినాల్లో రాతపూర్వకంగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

5 నుంచి సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపులు

తాడిపత్రి టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జూలై 5 నుంచి మున్సిపాలిటీ పరిధిలోని వార్డు సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ బండి శేషన్న మంగళవారం తెలిపారు. ఆయా వార్డు పరిధిలోని లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్స్ ఉచితంగా ఇస్తామన్నారు. లబ్ధిదారులు సర్టిఫికెట్స్ కోసం క్యాంపుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 5న నందలపాడు -1 , 7న భగత్‌సింగ్ నగర్, 12న గాంధీనగర్ -1, 14న రజకవీధి, 19న బంకమడివీధి, 21న అంబేద్కర్ సచివాలయం, టైలర్స్‌కాలనీ -2 సచివాలయం, 26న చేనేతకాలనీ, కాల్వగడ్డ, 28న సుంకులమ్మపాలెం, క్రిష్టాపురం -1 సచివాలయంలో క్యాంపు నిర్వహిస్తామన్నారు.

యల్లనూరు: మండలంలోని సచివాలయాల్లో జూలై 1నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల స్పెషలాఫీసరు ఫిరోజ్‌ఖాన్ మంగళవారం తెలిపారు. 1న నిట్టూరు, 5న పెద్దమల్లేపల్లి, 6న చిలమకూరు, 7న కూచివారిపల్లి, 11న యల్లనూరు-1,12న యల్లనూరు-2, 14న వెన్నపూసపల్లి, 15న మల్లాగుండ్ల, 18న దంతలపల్లి, 19న కల్లూరు, 20న చింతకాయమంద-1, 21న చింతకాయమంద-2, 25న శింగవరం, 26న బుక్కాపురం సచివాలయాల్లో సేవలు ఉంటాయన్నారు.

పెద్దపప్పూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జూలై 1 నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణ మంగళవారం తెలిపారు. జూలై 1నముచ్చుకోట, 4న తబ్జూల, 5న అమ్మలదిన్నె, 6న జూటూరు, 11న పెద్దపప్పూరు-1, 12న పెద్దపప్పూరు -2, 13న పసలూరు, 15న సోమనపల్లి, 18న చిన్నయక్కలూరు, 19న పెద్దయక్కలూరు, 20న కుమ్మెత, 22న నరసాపురం సచివాలయ పరిధిలో కార్యక్రమం ఉంటుందన్నారు.

డ్వాక్రా మహిళల ఆర్థిక ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

గుంతకల్లుటౌన్: డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్దే సీఎం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో డ్వాక్రా మహిళల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం లబ్ధిదారులైన డ్వాక్రా అక్కచెల్లెమ్మలు డ్వాక్రా సంఘాల నిధి నుంచి రూ.35 వేల రుణం పొందవచ్చన్నారు. ఇంటింటా చెత్త సేకరణ యూజర్ ఛార్జీల వసూలు విషయంలో ఆర్‌పీలు చురుగ్గా పని చేయాలన్నారు. మెప్మా టీపీఆర్ఓ మోహన్, సీఎంఎం భవానీ, సీఓలు పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగలు

నార్పల: స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద త్రుటిలో ప్రమాదం తప్పింది. మంగళవారం రాత్రి ప్రభుత్వ బాలికల వసతి గృహం వద్ద విద్యుత్‌తీగలు ఒక్కసారిగా తెగి అక్కడే ఉన్న బైక్‌పై పడ్డాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.

పాఠశాలల తనిఖీ

యల్లనూరు: బుక్కాపురం, వేములపల్లి ప్రభుత్వ పాఠశాలలను ఏంఈఓ -2 పరమేశ్వరరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. హెచ్ఎంలు భాస్కర్‌రెడ్డి, పార్థసారథి ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

తాడిపత్రి టౌన్: స్థానిక జయనగర్ కాలనీ(పద్మవాణి స్కూలు)లోని ప్రభుత్వాస్పత్రి పాలెం నుంచి బుధవారం ఉదయం 7:30 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించనున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

సీపీఎం మండల కార్యదర్శిగా సూరి

పుట్లూరు: సీపీఎం మండల కార్యదర్శిగా కడవకల్లుకు చెందిన సూరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లప్ప, బాలరంగయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో మండల కార్యదర్శిగా పని చేస్తున్న రామాంజనేయులను పార్టీ నుంచి తొలగించామని పేర్కొన్నారు.

నేడు-నేడు పనులు త్వరగా పూర్తి చేయాలి

పెద్దవడుగూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో రెండో విడత నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓ రాముడు తెలిపారు. మంగళవారం పెద్దవడుగూరు జెడ్పీ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు చేయించడంలో నిర్లక్ష్యం చేయవద్దని హెచ్ఎంకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

తాడిపత్రి టౌన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు జూలై 5 వరకు రాష్ట్ర ప్రభుత్వం గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాల ప్రవేశాల కోసం కళాశాలలో ఉచిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు.

జీవాల పెంపకం లాభదాయకం

బుక్కరాయసముద్రం: జీవాల(గొర్రెలు, మేకలు) పెంపకం లాభదాయకంగా ఉంటుందని పశుశాఖ ఏడీ డాక్టర్ రత్నకుమార్ పేర్కొన్నారు. మంగళవారం సిద్దరాంపురంలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో 2 సార్లు నట్టల మందును ఉచితంగా అందిస్తోందన్నారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సొసైటీ అధ్యక్షుడు పెద్ద శివయ్య, సర్పంచ్ కొండన్న, డాక్టర్ గోవిందరాజులు, వెటర్నీ అసిస్టెంట్ భానుప్రకాష్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించండి

బుక్కరాయసముద్రం: రైతులు పత్తి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం కేవీకే, రిలయన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పామిడి మండలం నీలూరులో పత్తి సాగు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె పత్తి పంటకు ఆశించే తెగుళ్లు, నివారణ చర్యలు వివరించారు. ఫౌండేషన్ మేనేజర్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

గుత్తి రూరల్: కొత్తపేట శివారులో మంగళవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు.. కొత్తపేట శివారులో ముందు వెళ్తున్న బైక్‌ను వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో రాయలచెరువుకు చెందిన ఈశ్వరమ్మ తీవ్రంగా గాయపడింది. మామిళ్లచెరువు వద్ద బైక్ అదుపు తప్పి కిందపడటంతో కొత్తపేటకు చెందిన రాజు అనే గొర్రెల కాపరి తీవ్రంగా గాయపడ్డాడు.